ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 06.09.2026 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులు ఉన్నప్పటికీ భారత్ సాధించిన 7.8 శాతం త్రైమాసిక వృద్ధి దేశ ఆర్థిక పటిష్టతను ప్రతిబింబిస్తోందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు.

2. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు నుంచి మూడు రోజుల పాటు గోవాలో పర్యటిస్తారు.

3. జార్ఖండ్ పట్టణాభివృద్ధి, ఉన్నత విద్యాశాఖ మంత్రి సుదివ్య కుమార్ సోనూ గుండెపోటుతో మరణించారు.

**4.** చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత స్టార్ జంట సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి మూడోసారి ఫైనల్‌కు దూసుకెళ్లారు.

**PM- SRCC**

ఢిల్లీ యూనివర్శిటీలోని ప్రతిష్టాత్మక శ్రీరామ్ కాలేజ్ ఆఫ్ కామర్స్ ( **SRCC**) శతాబ్ది ఉత్సవాల్లో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా యువతకు పిలుపునిస్తూ... ప్రపంచాన్ని నడిపించే స్థాయి కన్సల్టింగ్ , అకౌంటింగ్, ఫైనాన్షియల్, లీగల్ సంస్థలను నిర్మించి , మునుపటి తరాల కంటే పెద్ద కలలు కనాలని కోరారు. ప్రపంచంలోని ప్రముఖ కంపెనీలకు భారతీయులు నాయకత్వం వహిస్తున్నప్పుడు, భారతీయులు స్థాపించిన కంపెనీలు ప్రపంచాన్ని ఎందుకు ఏలకూడదని ఆయన ప్రశ్నించారు.

**S/B - PM GENERATION**

అంతర్జాతీయ అనిశ్చిత పరిస్థితులు ఉన్నప్పటికీ భారత్ సాధించిన 7.8 శాతం త్రైమాసిక వృద్ధి దేశ ఆర్థిక పటిష్టతను ప్రతిబింబిస్తోందని పేర్కొన్నారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా ఎదుగుతున్న ప్రధాన ఆర్థిక వ్యవస్థగా భారత్ అవతరించడాన్ని ప్రపంచం గమనిస్తోందని అన్నారు.

**NSD**

**iBRICS SUMMIT**

ఈనెల 12, 13 తేదీల్లో న్యూఢిల్లీలో జరగనున్న 18వ బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు సందర్భంగా తొలి 'ఐ-బ్రిక్స్' సదస్సును కూడా నిర్వహించనున్నారు. ఈ రెండు రోజుల సదస్సులో 500 మందికి పైగా దిగ్గజ ఇన్వెస్టర్లు, ఆర్థిక మంత్రులు, వ్యాపార ప్రముఖులు పాల్గొంటారు. ఈ సదస్సు ద్వారా 21 బ్రిక్స్ సభ్యదేశాలు, భాగస్వామ్య దేశాల్లోని మౌలిక సదుపాయాలు, ఇంధన, డిజిటల్ ప్రాజెక్టులలో పెట్టుబడులను ప్రోత్సహించడం ప్రధాన లక్ష్యం. అంతేకాకుండా, పరస్పర సరిహద్దు పెట్టుబడులు, నాన్-డాలర్ చెల్లింపులు, భారత్‌కు చెందిన UPI, బ్రెజిల్‌కు చెందిన Pix వంటి ఫాస్ట్-పేమెంట్ సిస్టమ్‌లను అనుసంధానించడం, సెంట్రల్ బ్యాంక్ డిజిటల్ కరెన్సీల వినియోగంపై వీరు చర్చిస్తారు. భారత్ వేదికగా న్యూఢిల్లీలోని 'భారత్ మండపం'లో సెప్టెంబర్ 12-13 తేదీల్లో ప్రధాని నరేంద్రమోదీ అధ్యక్షతన 18వ బ్రిక్స్ అధినేతల సదస్సు జరుగుతుంది. స్థిరత్వం, ఆవిష్కరణ, సహకారం, సుస్థిరత కోసం నిర్మాణం అనే ఇతివృత్తంతో, మానవత్వమే ప్రథమ" అనే భావనతో ఈ సదస్సును భారత్ నిర్వహిస్తోంది.

NSD

**AMIT SHAH - GOA**

కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈరోజు నుంచి మూడు రోజుల పాటు గోవాలో పర్యటిస్తారు. పర్యటనలో భాగంగా ఆయన 28వ 'పశ్చిమ ప్రాంతీయ మండలి' సమావేశానికి అధ్యక్షత వహిస్తారు. పర్యటనలో భాగంగా ఈరోజు గోవా రాష్ట్రానికి సంబంధించిన ముఖ్యమైన అంశాలపై సమీక్షా సమావేశం నిర్వహిస్తారు. ఆ తర్వాత బిజెపి నూతన రాష్ట్ర కార్యాలయం 'అటల్ భవన్'ను ప్రారంభించి, పార్టీ రాష్ట్ర కోర్ కమిటీతో సమావేశమవుతారు. రేపు, వెస్ట్రన్ జోనల్ కౌన్సిల్

సమావేశానికి అధ్యక్షత వహించడంతో పాటు గోవా పోలీసులకు ప్రతిష్టాత్మక 'ప్రెసిడెంట్స్ పోలీస్ కలర్' పురస్కారాన్ని బహుకరిస్తారు.

NSD

**LUXEMBOURG DEPUTY PM- INDIA VISIT**

లక్సెంబర్గ్ ఉప ప్రధానమంత్రి, విదేశాంగ మంత్రి సేవియర్ బెట్టెల్ రేపటి నుండి ఈనెల 9 వరకు మూడు రోజుల పాటు భారత్ లో పర్యటి స్తారు. పర్యటలో భాగంగా విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్‌తో ద్వైపాక్షిక అంశాలపై చర్చి స్తారు. అనంతరం, మంగళవారం రోజున ఆయన చెన్నై పర్యటనకు వెళ్లనున్నారు. అక్కడ ఐఐటీ మద్రాస్ క్యాంపస్‌తో పాటు ఐఐటీ మద్రాస్ రీసెర్చ్ పార్క్ ను సందర్శిస్తారు. అలాగే లక్సెంబర్గ్ ఉపగ్రహ కమ్యూనికేషన్ల సంస్థ SES నూతన క్యాంపస్‌ను ప్రారంభి స్తారు. బుధవారం తెల్లవారుజామున ఆయన పర్యటన ముగించుకుని తిరుగు ప్రయాణం అవుతారు.

NSD

**REV. ANDAMAN LG**

బిజెపి రాజ్యసభ ఎంపీ, ఉత్తరప్రదేశ్ మాజీ ఉపముఖ్యమంత్రి డాక్టర్ దినేష్ శర్మ అండమాన్, నికోబార్ దీవుల నూతన లెఫ్టినెంట్ గవర్నర్‌గా నియమితులయ్యారు. ఈ మేరకు రాష్ట్రపతి భవన్ ఒక అధికారిక ప్రకటన విడుదల చేసింది. ఆయన బాధ్యతలు స్వీకరించిన తేదీ నుండి ఈ నియామకం అమలులోకి వస్తుందని తెలిపింది. డాక్టర్ శర్మ రాజ్యసభ పదవీకాలం నవంబర్ 25తో ముగియాల్సి ఉంది. అక్టోబర్ 8, 2017 నుండి అండమాన్ నికోబార్ దీవుల ఎల్జీగా సేవలందిస్తున్న అడ్మిరల్ డి.కె. జోషి (రిటైర్డ్) స్థానంలో ఆయన బాధ్యతలు చేపడతారు.

NSD

**VP VISIT**

ఉప రాష్ట్రపతి సి.పి. రాధాకృష్ణన్ ఈరోజు నుండి నాలుగు రోజుల పాటు అస్సాం, మేఘాలయ, మణిపూర్, అరుణాచల్ ప్రదేశ్‌లలో పర్యటిస్తారు. ఈ పర్యటనలో భాగంగా, ఉప రాష్ట్రపతి చారిత్రక, సామాజిక జాతీయ ప్రాముఖ్యత కలిగిన సంస్థలను సందర్శించడంతో పాటు, పలు విద్యా, సాంస్కృతిక ప్రజా కార్యక్రమాలలో పాల్గొంటారు. ఈరోజు ఉప రాష్ట్రపతి అస్సాంలోని గౌహతిలో

గీతానగర్ కళాశాల స్వర్ణోత్సవ వేడుకలకు హాజరవుతారు. అనంతరం, శ్రీమంత శంకరదేవ హెల్త్ సైన్సెస్ విశ్వవిద్యాలయం - స్నాతకోత్సవానికి హాజరవుతారు. షిల్లాంగ్ లోని సోసో థామ్ ఆడిటోరియంలో జరిగే సాంస్కృతిక కార్యక్రమానికి హాజరవుతారు.

NSD

**JHARKHAND - SUDIVYA DEMISE**

జార్ఖండ్ పట్టణాభివృద్ధి, ఉన్నత విద్యాశాఖ మంత్రి సుదివ్య కుమార్ సోనూ గుండెపోటుతో గిరిడీలోని మెర్సీ ఆసుపత్రిలో మరణించారు. ఆయన వయస్సు 56 సంవత్సరాలు. అర్ధరాత్రి దాటిన తర్వాత ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో ఆయనను రాత్రి 2 గంటల ప్రాంతంలో ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ తెల్లవారుజామున 4 గంటలకు తుదిశ్వాస విడిచారు. ఈ విషాద వార్తతో గిరిడీతో పాటు జార్ఖండ్ రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర సంతాపాఛాయలు అలముకున్నాయి. పెద్ద సంఖ్యలో మద్దతుదారులు, పార్టీ నాయకులు ఆసుపత్రికి చేరుకున్నారు. ఈ సందర్భంగా జార్ఖండ్ ముఖ్యమంత్రి హేమంత్ సోరెన్ తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ... సుదివ్య కుమార్ సోనూ మరణం తనకు వ్యక్తిగతంగా తీరని లోటని పేర్కొన్నారు. జార్ఖండ్ గుర్తింపు, హక్కులు, ఆత్మగౌరవం కోసం సాగించిన పోరాటానికి ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని ముఖ్యమంత్రి కొనియాడారు.

NSD

**NEPAL FLOODS**

నేపాల్-టిబెట్ సరిహద్దులో ఆగస్టు 26న మంచు ప్రమాదం కారణంగా సంభవించిన వరదల వల్ల తీవ్ర నష్టం వాటిల్లింది. ఈ వరదల్లో మరణించిన వారి సంఖ్య 1,344కు చేరగా, దాదాపు 5 వేల మంది గల్లంతయ్యారు. ఇప్పటి వరకు 13 వేల 100 మందికి పైగా బాధితులను సురక్షిత ప్రాంతాలకు తరలించారు. నువాకోట్ జిల్లాలో 10 రోజుల పాటు బురద, శకలాల కింద చిక్కుకుపోయిన 60 ఏళ్ల వృద్ధురాలిని సహాయక బృందాలు ప్రాణాలతో బయటకు తీశాయి. మృతదేహాలను గుర్తించడం అధికారులకు పెద్ద సవాలుగా మారడంతో DNA పరీక్షలు నిర్వహిస్తున్నారు. ఇప్పటి వరకు 222 మంది మహిళలు, 355 మంది పురుషులు, 453 మంది మృతదేహాల గుర్తింపు చిహ్నాలను సేకరించి భద్రపరిచారు. గుర్తింపు కోసం 1,270 మృతదేహాల

వివరాలను నేపాల్ పోలీసు వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచారు. ఉత్తర, మధ్య నేపాల్ వ్యాప్తంగా ఇళ్లు, వాహనాలు, వంతెనలు కొట్టుకుపోగా, జలవిద్యుత్ ప్రాజెక్టుల్లో చిక్కుకున్న వారిని కాపాడేందుకు భారత్, చైనాల సహాయంతో రెస్క్యూ ఆపరేషన్లు కొనసాగుతున్నాయి. ప్రధాన నదులలో నీటి మట్టాలను అధికారులు నిరంతరం పర్యవేక్షిస్తున్నారు.

NSD

**DAY BADMINTON**

చైనా మాస్టర్స్ బ్యాడ్మింటన్ టోర్నమెంట్‌లో భారత స్టార్ జంట సాత్విక్‌సాయిరాజ్ రంకిరెడ్డి - చిరాగ్ శెట్టి మూడోసారి ఫైనల్‌కు దూసుకెళ్లారు. ప్రపంచ 5వ ర్యాంక్ జోడీ అయిన సాత్విక్-చిరాగ్ సెమీఫైనల్లో మలేషియాకు చెందిన నూర్ మహమ్మద్ అజ్రిన్ అయూబ్ - టాన్ వీ కియాంగ్ జంటపై 21-15, 18-21, 21-11 తేడాతో విజయం సాధించారు. ఈ సీజన్‌లో తమ రెండో టైటిల్‌ను కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ఉన్న ఆసియా గేమ్స్ ఛాంపియన్లు, ఈరోజు మధ్యాహ్నం సుమారు 1:50 గంటలకు జరిగే ఫైనల్ మ్యాచ్ లో చైనాకు చెందిన హే జీ టింగ్ - రెన్ జియాంగ్ యూ జోడీతో తలపడతారు.

NSD

**PM SRCC**

Prime Minister Narendra Modi has urged young Indians to dream even bigger than previous generations and build global consulting, accounting, financial and legal firms capable of leading the world. Mr Modi said, Today, Indians are leading the top companies of the world, so why can't companies built by Indians lead the world?. Prime Minister was addressing centenary celebrations of Shri Ram College of Commerce (SRCC) at Delhi University yesterday evening.

**[S/B - PM GENERATION - 17 SECS]**

Mr Modi said, India's 7.8 percent quarterly growth amid global uncertainty reflects its economic strength. He said, India has come a long way, from policy paralysis to policy dynamism. He said the world is watching India become the fastest growing major economy.

**[S/B -P M DEFENCE - 22 SECS]**

Prime Minister Modi traveled by the Delhi Metro as he headed to SRCC to participate in the college's centenary celebrations yesterday

evening.

**SHUKLA MP-II 06.09.2026**
**NEPAL FLOODS**

In Nepal, the death toll from the devastating flash floods stands at 1,344, while around 5,000 people, including nearly 590 foreign nationals, remain missing. More than 13,100 people have been rescued so far. A 60-year-old woman was rescued alive after being trapped under mud and debris for 10 days in Nuwakot district. Authorities are facing difficulties in identifying the deceased, with DNA testing being used in several cases. Police have preserved the remains of 222 women, 355 men and 453 unidentified persons after collecting necessary identification markers. Details of 1,270 unidentified bodies have also been published on the Nepal Police website to help families verify their relatives. Around 7,912 police personnel remain deployed in the affected areas for rescue, relief distribution, body management and road clearance. The floods, triggered by an ice-rock avalanche near the Nepal-Tibet border on August 26, caused extensive damage across northern and central Nepal, washing away homes, vehicles, roads and bridges. Rescue operations are continuing at several hydropower projects with assistance from teams from India and China. Authorities are also closely monitoring water levels in major rivers as relief and rescue operations continue.

**SANSKAR/PTI/NET/0810**

**SHUKLA :: AARTI MP-I 06.09.2026**

**JHARKHAND - SUDIVYA DEMISE**

Jharkhand Urban Development Minister Sudivya Kumar Sonu passed away at Mercy Hospital in Giridih after suffering a heart attack. He reportedly complained of ill health late at night and was brought to the hospital at around 2 am, where he passed away at around 4 am. The news of the minister’s demise has cast a pall of grief across Giridih and the entire state of Jharkhand, with a large number of supporters, party workers and well-wishers reaching the hospital. Chief Minister Hemant Soren described Sudivya Kumar Sonu’s demise as a personal loss and said that he had dedicated his life to the struggle for Jharkhand’s identity, rights and self-respect.

**Mahvish Rahman, Ranchi, mail, 0810**

**SHUKLA MP-I 06.09.2026**

**iBRICS SUMMIT**

More than 500 institutional investors, finance ministers and business leaders will participate in the inaugural iBRICS Summit, on the sidelines of BRICS Summit in New Delhi on 12th and 13th of this month. The two-day summit is designed to connect sovereign capital with bankable infrastructure, energy, and digital capacity projects across 21 BRICS member states and partner nations. Sovereign wealth funds, pension funds and family offices attending the iBRICS Summit manage a total wealth of 1 trillion US Dollars. They will discuss cross-border investments, non-dollar settlements and payment systems among BRICS economies. Discussions are also expected on linking national fast-payment systems such as India's Unified Payments Interface (UPI) and Brazil's Pix, along with interoperability between central bank digital currencies.

The summit comes at a critical juncture as BRICS economies adapt to shifting trade dynamics, US tariff pressures, and high dollar-clearing costs. The meeting is intended to connect institutional capital with infrastructure, energy and digital projects across BRICS member and partner countries. As BRICS Chair 2026, India will be hosting the 18th BRICS Summit on September 12-13 at Bharat Mandapam in New Delhi. The Summit will bring together leaders of BRICS Member and Partner Countries as well as Outreach Invitees. India's BRICS Chairship is guided by the theme: "Building for Resilience, Innovation, Cooperation and Sustainability", reflecting the Prime Minister's vision of a people-centric approach rooted in the spirit of "Humanity First".

**PTI/ANI/0625**

**SHUKLA :: AARTI MP-I 06.09.2026**

**AMIT SHAH - GOA**

Union Home Minister Amit Shah arrived in Goa last night on a three-day visit during which he will chair the 28th meeting of the Western Zonal Council. Today, he is scheduled to chair a Home Ministry meeting, address a press conference and inaugurate the BJP's new state office. More details

in this report:

**V/C- NIKHIL**

*Amit Shah will begin his engagements today with a meeting to review important matters related to Goa. He will then address a press conference, before inaugurating BJP's newly constructed state office, Atal Bhavan. Mr Shah will also meet the party's State Core Committee during the day. Tomorrow, his engagements include the Western Zonal Council meeting and the presentation of the President's Police Colour to Goa Police.Nikhil Upadhyay, Akashvani News, Panaji.*

**Nikhil Upadhyay, Panaji, mail/0512**

**SANJIO EP-II 06.09.2026**

**DAY BADMINTON**

In badminton, India's Satwiksairaj Rankireddy and Chirag Shetty have entered the China Masters final for the third time. The World No. 5 pair defeated Malaysia's Nur Mohd Azriyn Ayub and Tan Wee Kiong 21-15, 18-21, 21-11 in the semifinal. The Asian Games champions will face China's He Ji Ting and Ren Xiang Yu in the final **today at approximately 1:50 PM IST on Court 1**, as they look to clinch their second title of the season.

**<<<>>> MANOJ /PTI/NET/1124**

**SHUKLA MP-I 06.09.2026**

**REV. ANDAMAN LG**

BJP Rajya Sabha MP Dinesh Sharma has been appointed Lt Governor of Andaman and Nicobar Islands. Dr Sharma will succeed Admiral D K Joshi (retd), who took over as Lieutenant Governor of Andaman and Nicobar Islands on October 8, 2017. Dr Sharma, 62, earlier served as deputy chief minister of Uttar Pradesh. His Rajya Sabha term was to end on November 25. A Rashtrapati Bhavan communique issued late last night said that Dr Sharma's appointment will come into effect from the date he assumes charge of his office.

**PTI/CB/ANUPAM MISHRA/0724**

**SJA NP-II 05.09.2026**

**LUXEMBOURG DEPUTY PM- INDIA VISIT**

Luxembourg Deputy Prime Minister and Minister for Foreign Affairs and Foreign Trade Xavier Bettel will undertake a three-day official visit to India, during which he will meet External Affairs Minister S Jaishankar in the national capital. According to a statement issued by the Ministry of External Affairs today, during the visit from September 7 to September 9, the Deputy PM will also visit Chennai for engagements at IIT Madras and the inauguration of a new SES campus. Bettel will arrive in the national capital on Monday and will meet the EAM at Hyderabad House later in the day. On Tuesday, he will travel to Chennai, where he is scheduled to visit the IIT Madras campus and tour the IIT Madras Research Park and later visit and inaugurate a new SES campus. Bettel will depart India in the early hours of Wednesday.

**<><><>SJA/ANI/0310 HRS**